# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్కులర్ నెం. 24

తేది.23-12-2019

## క్రిస్టమస్ పర్వదిన మరియు 2020 నూతన సంవత్సర శుభాకాంక్షలతో...

కామ్రేడ్,

తేది. 23-10-2019న జరిగిన కేంద్ర క్యాబినెట్ నిర్ణయం ప్రకారము, బి.ఎస్.ఎన్.ఎల్.లో వి.ఆర్.ఎస్. తుఫాన్ తేది. 04-11-2019 న మొదలై తేది. 03-12-2019 న ముగిసింది. బి.ఎస్.ఎన్.ఎల్.లో వి.ఆర్.ఎస్.నకు అనూహ్య స్పందన వచ్చింది. దీనిని ఇంతగా ఎవరు ఊహించలేదు. దానికి ప్రధానంగా కొన్ని కారణాలు (1) నిర్ణీత సమయంలో జీతాలు రాకపోవుట మరియు జీతంలో రికవరీ అయిన డబ్బులు సంబంధిత హెడ్స్‌కు వెళ్ళక పోవుట (2) తేది. 31-01-2020 తరువాత పని భారము పెరుగుతుందని మరియు బదిలీలు జరుగవచ్చునని ఆందోళన (3) కంపెని ఉంటుందో మూసివేయబడుతుండవచ్చని ఒక అలోచన (4) 60 నుండి 58కు వయస్సు తగ్గిస్తారని మరియు 33 సం॥లు సర్వసు యున్న వారిని తీసివేస్తారనే భయం (5) ఆరోగ్య పరిస్థితులతో పాటు కుటుంబ సమస్యలు ప్రధానంగా కనబడుతున్నవి. వీటిపై ఎంత చెప్పినా వినే పరిస్థితులు లేకుండాయుండెను. దీనికి ముఖ్య కారణం సోషల్ మీడియా, దానిలో వచ్చే, పోయేలు ఎక్కువగా పనిచేసింది.

బి.ఎస్.ఎన్.ఎల్.లో తేది. 04-11-2019 నాటికి ఉద్యోగుల సంఖ్య 1,53,786 ( ఎగ్జిక్యూటీవ్‌లు 44,996, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 1,08,790 తేది. 03-12-2019 నాటికి వి.ఆర్.ఎస్.కు ఆప్షన్లు ఇచ్చిన వారు 78,569. (ఎగ్జిక్యూటీవ్‌లు 13,305, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 65,264)వి.ఆర్.ఎస్. తరువాత మిగిలిన వారి సంఖ్య 75,217 (ఎగ్జిక్యూటీవ్‌లు 31,691, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు43,526,( భారత దేశంలో వి.ఆర్.ఎస్.కు ఆప్షన్ ఇచ్చిన వారిలో మహారాష్ట్ర మొదటి స్థానంలో 83.9%, రాజస్థాన్ రెండవ స్థానంలో 82.8%, మూడవ స్థానంలో తెలంగాణా 82.2% దేశం మొత్తం మీద వి.ఆర్.ఎస్. తీసుకున్న వారి శాతం 75.2%.

ఇక మన రాష్ట్రానికి వస్తే తేది. 04-11-2019 నాటికి స్టాఫ్ సంఖ్య 7,905 (ఎగ్జిక్యూటీవ్‌లు 1,951, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 5,926, క్యాజువల్ మజ్దూర్లు 28) వీరిలో వి.ఆర్.ఎస్.కు ఆప్షన్ ఇచ్చిన వారు 4,880 (ఎగ్జిక్యూటీవ్‌లు 607, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 4,273) వి.ఆర్.ఎస్. వారు పోను మిగిలిన వారు 3,025 (ఎగ్జిక్యూటీవ్‌లు1,344, నాన్ ఎగ్జిక్యూటీవ్‌లు 1,653, క్యాజువల్ మజ్దూర్లు 28).

తేది. 31-01-2020 తరువాత బి.ఎస్.ఎన్.ఎల్.బతికి బట్టకట్టడానికి మేనేజ్‌మెంట్, ఔట్ సోర్సింగ్ విధానమును తీసుకువచ్చింది. ముఖ్యంగా స్టాఫ్ ఎక్కడ అవసరం అనే దానిపై కసరత్తు చేసింది. వి.ఆర్.ఎస్. తీసుకున్న వారు కూడా పై విధానము ద్వారా పని చేయవచ్చునని తెలుస్తుంది. ఎంత వేజ్ ఇవ్వాలన్నది నిర్ణయించబడలేదు. స్కిల్డ్, సెమీ స్కిల్డ్ మరియు అన్ స్కిల్డ్ వారికి ఇచ్చే వేజెస్ ప్రకారము రావచ్చును. గౌరవనీయులైన మంత్రి గారు బి.ఎస్.ఎన్.ఎల్.ను మూసివేసే ప్రశ్నే లేదని ఘంటాపదంగా పార్లమెంటులో చెబుతున్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.ను ఆర్థికపరంగా ఆదుకుంటానని చెబుతున్నారు. మనము నమ్మక తప్పదు.

ఏది ఏమైనా వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన వారికి ఎక్స్‌గ్రేషియా, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ గ్రాడ్యుటీ, జి.పి.ఎఫ్.లు నిర్ణీత సమయంలో పరిష్కరించబడాలి, లేనిచో ఇబ్బందులు రాగలవు. ముఖ్యంగా తేది. 31-01-2020 తర్వాత రెగ్యులర్‌గా పెన్షన్ రావడానికి ఆలస్యం ఐనచో ప్రొవిజినల్ పెన్షన్ ఇవ్వడానికి డి.ఓ.టి. సూచనా ప్రాయంగా ఒప్పుకున్నదని తెలిసింది. కానీ మనం లేవనెత్తిన పెన్షన్ రివిజన్ కమిటేషన్‌లపై స్పష్టత లేదు. అది కొంత ఆందోళన కరమైనదే. వి.ఆర్.ఎస్. తరువాత ఇచ్చే పి.పి.ఒ.లో వాటి వివరాలు తెలుపాలని కోరాము.

ముందుగా వి.ఆర్.ఎస్.కు ఆప్షన్ ఇచ్చిన వాటిని ఒప్పుకున్న తరువాత పెన్షన్‌కు సంబంధించిన ఫారములు ఇవ్వాలి. దాని తర్వాత "సంపన్"లో పొందుపర్చాలి. వి.ఆర్.ఎస్.కు ఆప్షన్ ఇచ్చిన వారు నో డ్యూ సర్టిఫికేట్ కూడా ఇవ్వాలి. వి.ఆర్.ఎస్.లోకి వెళ్ళిన వారు ఖచ్చితంగా సి.జె.హెచ్.ఎస్.కు అప్లైయి చేసుకోవాలి. బి.ఎస్.ఎన్.ఎల్. ఎం.ఆర్.ఎస్.తో సంబంధము ఉండదు. వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన వారు ఆందోళనకు గురి కావద్దని విజ్ఞప్తి. ఎన్.ఎఫ్.టి.ఇ. మీ సమస్యలను పరిష్కరిస్తుందని తెలియజేస్తున్నాను. ఇది వరకు ఎం.టి.ఎన్.ఎల్.లో, బ్యాంకులలో సింగరేణి కాలరీస్‌లో కూడా వి.ఆర్.ఎస్. వచ్చింది. ఇబ్బందులు వుంటాయి. వాటిని అధిగమించడానికి ధైర్యంతో ఉండాలని మనవి. రాను రాను చాలా మార్పులు రావచ్చు. దానికి దిగులుపడకుండా కంపెనీని కాపాడుకుందాం. కంపెనీలో ఉన్న కార్మికులకు బాసటగా ఉందాము. **లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**

2. తేది. 10-10-2019న హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం కా॥ విఠల్ గారి అధ్యక్షతన జరిగింది. కా॥వి.కె. ముత్తు జిల్లా కార్యదర్శి గారు 8వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో హైదరాబాద్‌లో నెలకొన్న పరిస్థితులు సవివరంగా తెలియజేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో కొందరు ఎన్.ఎఫ్.టి.ఇ. మరియు ఎన్.ఎఫ్.టి.ఇ. నాయకులకు వ్యతిరేకంగా విష ప్రచారం చేస్తున్నారనేది ప్రధాన చర్చనీయాంశముగా

వచ్చినది. దీనిపై ఈ సమావేశములో తీవ్రంగా చర్చించిన తరువాత కా॥ జె. వెంకటేశ్వరరావు, ఒ.ఎస్.(టి) గారిని యూనియన్ నుండి తొలగించాలని నిర్ణయించడం జరిగింది. కా॥ వి.కె. ముత్తు గారి వివరణతో సమావేశం ముగిసింది.

3. తేది. 11-10-2019న నల్గొండ జిల్లా, 6వ వార్షిక సమావేశము స్వరాజ్ భవనంలో కా॥ లక్ష్మీనారాయణ రెడ్డి గారి అధ్యక్షతన జరిగింది. కా॥ వి. సుధాకర్‌రెడ్డి జిల్లా కార్యదర్శి గారు జిల్లాలోని సమస్యలపై ఒక నివేధికను ఇవ్వడం జరిగింది. నివేదిక మరియు జమాఖర్చులను సభ ఆమోదించింది. సర్కిల్ కార్యదర్శి, సి. మాంచా డి.జి.ఎం.(ఫైనాన్స్) గార్లు ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా హాజరైనారు. ఈ సమావేశంలో కా॥ లక్ష్మీనారాయణ రెడ్డి జె.ఇ., కా॥ వి. సుధాకర్ రెడ్డి, టి.టి., కా॥ వెంకటయ్య గార్లు జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా మరియు కోశాధికారిగా ఎన్నుకోబడినారు. కా॥ కృష్ణారెడ్డి ఎ.సి.ఎస్. గారి వందన సమర్పణతో ఈ సమావేశం ముగిసింది.

4. తేది. 14-10-2019న కరీంనగర్ జిల్లా 8వ వార్షిక సమావేశము కా॥ పి. రాయ్య గారి అధ్యక్షతన సుమంగళి గార్డెన్స్‌లో జరిగినది. కా॥ వి. శ్రీరామరెడ్డి జిల్లా కార్యదర్శి వార్షిక నివేదికను మరియు జమాఖర్చులను సభ ఆమోదానికి సమర్పించారు. సభ ఏకగ్రీవంగా ఆమోదించినది. ఈ సమావేశాలకు జిల్లాలోని మిత్ర యూనియన్‌ల నాయకులు హాజరై తమ సందేశాలను ఇవ్వడం జరిగింది. అదే విధంగా సర్కిల్ కార్యదర్శి, కా॥ సి.సింగ్ ప్రధాన కార్యదర్శులు, కా॥ వి.కె. ముత్తు, ఆల్ ఇండియా ఆహ్వానితులు ముఖ్య అతిధులుగా సభకు హాజరై ఆల్ ఇండియాలో ఉన్న సమస్యలపై వివరణ ఇవ్వడం జరిగింది. వీరితో పాటు సర్కిల్ కార్యవర్గ నాయకులు కూడా హాజరైనారు. ఈ సమావేశంలో కా॥ నాంచారయ్య, జె.ఇ., కా॥ వి. శ్రీరాంరెడ్డి ఒ.ఎస్., కా॥ ఎ. కిషన్ జె.ఇ.లు జిల్లా అధ్యక్షులుగా, కార్యదర్శిగా మరియు కోశాధికారిగా ఎన్నుకోబడినారు. కా॥ వి. శ్రీరాంరెడ్డి గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

5. తేది. 15-10-2019న కరీంనగర్ పట్టణములో తెలంగాణ రాష్ట్ర 8వ కార్యదర్గ సమావేశము జరిగినది. ఈ సమావేశాలకు కా॥ పంచాక్షరీ, కా॥ సాధిక్ మియా, కా॥ ఎన్.కె. జైన్ మరియు కా॥ బుచ్చిరెడ్డి గార్లు అధ్యక్ష ~~వర్గంగా~~ వర్గంగా యున్నారు. కా॥ చండేశ్వర్ సింగ్ ప్రధాన కార్యదర్శి మరియు కా॥ వి.కె. ముత్తు ఆల్ ఇండియా ఇన్‌వైటీ గార్లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. సర్కిల్ కార్యదర్శి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను అన్నియు సవివరంగా తెలియజేశారు. కా॥ సి.సింగ్ గారు మాట్లాడుతూ ఆల్ ఇండియాలోని సమస్యలైన వి.ఆర్.ఎస్., థర్డ్ వేజ్ రివిజన్, మొదలగు వాటిపై వివరణ ఇచ్చారు. జిల్లా కార్యదర్శులు మరియు సర్కిల్ కార్యవర్గ సభ్యులు కూడా ఏజెండాలోని అంశాలపై తమ అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. కా॥ వి. శ్రీరాం రెడ్డి మరియు వారి అనుచర సభ్యులు సమావేశానికి వచ్చిన అతిథులందరినీ ఘనంగా సన్మానించారు. అదే విధంగా జిల్లా కార్యవర్గము సమిష్టిగా పనిచేసి సమావేశాలు జయప్రదం కావడానికి సహకరించినారు. వారికి సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. సర్కిల్ కార్యదర్శి గారి వందన సమర్పణతో సమావేశములు ముగిసినవి.

6. కా॥ అనీల్ జె.ఇ. ఉట్నూర్ మరియు కా॥ ~~బి.~~ డి. కృష్ణారెడ్డి రిటైర్డ్ టి.టి. మంచిర్యాల గార్లు విడివిడిగా రూ. 5000/-లు సర్కిల్ యూనియన్‌కు విరాళముగా ఇచ్చినారు. వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

7. తేది. 21-10-2019న హైదరాబాద్‌లో కా॥ జి. మోహన్ రెడ్డి మాజీ ఆల్ ఇండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ, సర్కిల్ అధ్యక్షులు మరియు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి.ఎస్.ఎన్.ఎల్. ఇ.~~ఇ.~~ గార్లు, అనుచరులతో కలిసి ఎన్.ఎఫ్.టి.ఇ.లో చేరినారు. వారికి స్వాగతం పలుకుతున్నాము. డి. ప్రసాద్, ADBSSA

8. కా॥ రఫిఉద్దీన్ ఎ.టి.టి. మరియు బి. శ్రీనివాస్, ఓ.ఎస్.టి. గార్లకు విశిష్ట సంచార్ సేవా పథక్ పురస్కారములు లభించినవి. వారికి శుభాభివందనములు.

9. తేది.20-12-2019న జిల్లా కార్యదర్శుల సమావేశం హైదరాబాద్‌లో కా॥ టి. నరేందర్ గారి అధ్యక్షతన జరిగింది. ఇందులో రెండవ సర్కిల్ వార్షిక సమావేశములు నల్గొండ పట్టణములో జరపాలని నిర్ణయించనైనది. తేదిలు త్వరలో తెలియజేయగలము.

10. తేది. 08-01-2020న దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్లు ఒక రోజు సమ్మెకు పిలుపునిచ్చినవి. దీని ముఖ్య ఉద్దేశము కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానములు. కావున సమ్మెకు మద్ధతునిచ్చి జయప్రదం చేయగలరని కోరుచున్నాము.

ఎ. రాజమౌళి
సర్కిల్ కార్యదర్శి, ఎన్.ఎఫ్.టి.~~ఈ~~ఇ.టి.ఎస్.